నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
బుధవారం 09, అక్టోబర్ 2024 పేజీలు - 8

## స్వర్ణగిరిలో స్వామివారికి 'తోమాల సేవ'



భువనగిరి, మేజర్‌న్యూస్ : అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైనటువంటి స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను ఘనంగా నిర్వహించారు. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. మంగళవారం 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన పురస్కరించుకొని ఆర్చక స్వాములు వేద మంత్రాలతో సువర్ణ బిందె తీర్ధమును బంగారపు బావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన

మిగతా 3లో

## సిఎం సహాయనిధి చెక్కులు అందజేసిన గుత్తా

**నల్గొండ జిల్లా బ్యూరో**



వివిధ అనారోగ్య సమస్యలతో పలు ప్రైవేట్ హాస్పిటల్స్‌లో చికిత్స పొందిన 44 మంది నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిది సిఎం ఆర్ఎఫ్ పథకం ద్వారా మంజూరు అయిన రూ.18,44,000 విలువ గల చెక్‌లను నేడు నల్గొండ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ" ముఖ్యమంత్రి సహాయనిధీ సిఎంఆర్ఎఫ్ పథకం నిరుపేదలకు వరం లాంటిది అన్నారు. ఈ పథకం ద్వారా లక్షలాది మంది పేదలకు సహాయం అందుతుందని చెప్పారు.

# సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

### - పోలీస్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు
### - జిల్లా ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు
### - జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ ఐపీఎస్

**నల్గొండ జిల్లా బ్యూరో**



సంస్కృతి సంప్రదాయాలకు పత్రిక బతుకమ్మ పండుగని నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలను ఎస్పి సతీమణి పూజతో కలిసి ప్రారంభించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వివిధ రకాల పూలతో బతుకమ్మను అద్భుతంగా పేర్చి బతుకమ్మ పండుగను నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. పది రోజుల పాటు ఉత్సవాలను నిర్వహించడం మహిళలకు ఎంతో అద్భుతమైన అనుభూతిని ఇస్తుందన్నారు. మహిళలంతా ఒక్కచోట చేరి బతుకమ్మ పండుగ ఉత్సాహంగా జరుపుకోవడం వారిలో చైతన్యాన్ని పెంపొందిచడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ పోలీస్ శాఖ తరుపున బతుకమ్మ,

మిగతా 3లో

### బహుజనుల రాజ్యాధికారి కోసం

## లక్ష మందితో బహిరంగ సభ

### బిఎల్ఎఫ్ ఛైర్మన్ నల్ల సూర్యప్రకాష్




**నల్గొండ జిల్లా బ్యూరో**

నల్గొండ పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో మంగళవారం బిఎల్ఎఫ్ ఉమ్మడి నల్గొండ జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎల్ఎఫ్ ఛైర్మన్ నల్ల సూర్యప్రకాష్ మాట్లాడుతూ 'తెలంగాణ రాష్ట్రంలో 9 ఏండ్లు బి.ఆర్.ఎస్, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం

మిగతా 3లో

## అట్టహాసంగా ప్రారంభమైన ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

### - తరలివచ్చిన ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు
### - ఆసుపత్రిలో రక్తదాన శిబిరం, దేవాలయంలో ప్రత్యేక పూజలు



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జైవీర్ జన్మదిన వేడుకలు నాగార్జునసాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా అట్టహాసంగా అంగ రంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. సోమవారం మధ్య రాత్రి 12 గంటల నుండి స్వగృహంలో అర్ధరాత్రి ఎమ్మెల్యే పుట్టిన రోజులు వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేశారు ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి నివాసం వద్దకు చేరుకున్న పార్టీ శ్రేణులు బారులు తీరారు. సన్మానాలతో కేక్ కటింగ్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలు, అభిమానులు ఆయనకు శుభా కాంక్షలు తెలియజేశారు. అనంతరం కమల నెహ్రూ ఆసుపత్రిలో

మిగతా 3లో

సూర్య

09-10-2024 బుధవారం

# పిఆర్‌టియు (టిఎస్) రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా హనీఫ్ అహ్మద్



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వర్కట్‌పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న హనీఫ్ అహ్మద్ హైదరాబాదులో రెండు రోజుల పాటు జరిగిన ప్రోగ్రెసివ్ రీకగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ 35వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో 2024 - 2026 సంలకు రాష్ట్ర సంఘం ఎన్నికలలో పిఆర్‌టియు (టిఎస్) రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు ఎంగిలి గోపాల్ రెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అమరేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు పసల విజయానంద్, సోమ్లా నాయక్, ఆమాజ్‌అహ్మద్, మరియు ఇతర సీనియర్ సంఘ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# గ్రామపంచాయతీ సిబ్బందికి చీరలు పంపిణీ



వలిగొండ, మేజర్‌న్యూస్ : పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఐటి పాముల రవీంద్ర రమ్యశ్రీ దంపతులు గ్రామపంచాయతీ సిబ్బందికి, పేద మహిళలకు 27వేల విలువచేసే చీరలను మంగళవారం పంపిణీ చేశారు అంతేకాకుండా దసరా పండుగ కానుకగా 10000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షురాలుగా జానకి రెడ్డి



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీకి చెందిన కాయితి జానకి రెడ్డిని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రాన్ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ జానకి రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా హైదరాబాదులో జరిగిన జరిగిన ఉద్యమకారుల ఫోరం సమావేశంలో జానకి రెడ్డికి ఈ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ జానకి రెడ్డి తెలంగాణ రాష్ట్ర సాధనలో నాగార్జునసాగర్ కేంద్రంగా ఎన్నో ఉద్యమాలను నిర్వహించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన వంతు పాత్ర పోషించటం అభినందనీయమని అన్నారు. రాష్ట్ర సాధనలో నాగార్జునసాగర్ లోని యువత, టీచర్స్ యూనియన్, జర్నలిస్టుల ఫోరం, మహిళా విభాగం తదితర రంగాల వారిని ఐక్యపరిచి నాగార్జునసాగర్ ను కేంద్రంగా చేసుకొని ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్రస్థాయిలో తెలంగాణ ఉద్యమకారినిగా పేరు పొందడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా జానకి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా నియామకానికి సహకరించిన అన్ని వర్గాల వారికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పనిచేసిన ప్రతి వ్యక్తికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# సమతుల ఆహారమే ఆరోగ్యానికి మేలు




శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : సమతుల ఆహారం తీసుకున్నపుడే తోనే ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని లయన్స్ క్లబ్ పాస్ట్ జోన్ ఛైర్మెన్ యర్ర శంభు లింగారెడ్డి అన్నారు. శాలిగౌరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 10 వారం గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శంభు లింగారెడ్డి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పౌష్టికహారం తోపాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ డాక్టర్ల సూచనలు, సలహాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో పౌష్టికాహర దాతలు దేవరశెట్టి మహేష్, వారి తండ్రి లయన్ దేవరశెట్టి పెద శ్రీనివాస్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు డెంకల సత్యనారాయణ,చార్టర్ ప్రసిడెంట్ బుడిగే శ్రీనివాసులు, డీసీ మెంబర్ గంట అంజిరెడ్డి, మండల వైద్యాధికారి సూర్య శిల్ప, పిహెచ్ఎన్ రాములమ్మ,సూపర్ వైజర్ మరియా, సీనియర్ అసిస్టెంట్ కంచర్ల జగన్నాథరెడ్డి, లయన్ క్లబ్ కార్యదర్శి మారోజు వెంకటాచారి, కోశాధికారి వడ్లకొండ బిక్షం, సభ్యులు దునక వెంకన్న, గుండ్ల రామ్మూర్తి, గండూరి విజయ లక్ష్మి, ఎఎన్ఎం లు, ఆశా వర్కర్లు వివిధ గ్రామాల గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు రాష్ట్ర కమిటీలో

# పాలక వీడు మండలం నుండి పలువురు ఎంపిక



హైద్రాబాద్‌లో 35వ పిఆర్‌టియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో పాలక వీడు మండలంలో పనిచేస్తున్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పిఆర్‌టియుటియస్ రాష్ట్ర అసోసియేటివ్ అధ్యక్షులుగా ఇంజమూరి. కాటయ్య, బాధావత్ దస్రు నాయక్, పిఆర్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా షేక్.యూసుఫ్ ఎన్నికైన సందర్భంగా పాలక వీడు మండల మాజీ అధ్యక్షులు కొణతం వెంకరెడ్డి పిఆర్‌టియు మండల అధ్యక్షులు కొండా బాలకృష్ణ ప్రధాన కార్యదర్శి ధర్మరాజు, జిల్లా ఉపాధ్యక్షులు గూగుల్ లోతు బాలు నాయక్,గోపి రెడ్డి,రూపవత్. గోప తదితరులు హృదయ పూర్వక అభనందనలు తెలిపారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



మునగాల, మేజర్‌న్యూస్ : మండల వ్యాప్తంగా ఉన్న అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రం లోని శ్రీనిధి భవన్లో మహిళా సంఘాలతో అమ్మ ఆదర్శ పాఠశాలల పనులపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు నత్తనడకన నడుస్తున్నాయని పనులు ప్రారంభమై చాలా కాలం అయినప్పటికీ ఇంకా 25 శాతం మాత్రమే పనులు పూర్తి కావడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. 24 పాఠశాలలలో ఒక్క ఎలక్ట్రిసిటీ తప్ప ఏ పనులు పూర్తి కాలేదని గుత్తేదారులు నిర్లక్ష్యాన్ని వీడి పన్నులను పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం నగేష్, బిపిఎం లక్ష్మీనారాయణ, మహిళా సంఘాల సభ్యులు సరస్వతి,సత్యం తదితరులు పాల్గొన్నారు.

# జీవితాంతం పేద ప్రజల కోసం పని చేసిన మహోన్నత వ్యక్తి జగన్నాథం



వలిగొండ, మేజర్‌న్యూస్ : తన జీవితాంతం పేద ప్రజల శ్రేయస్సు కోసం పని చేసిన మహోన్నత వ్యక్తి జగన్నాథం అనీ సిపియం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్‌లు అన్నారు. మంగళవారం సిపిఎం గోకారం గ్రామ శాఖ ఆధ్వర్యంలో కామ్రేడ్ చెర్క జగన్నాథం 27వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాజయ్య, సురేందర్‌లు మాట్లాడుతూ జగన్నాథం ఈ గ్రామంలో పేద ప్రజల శ్రేయస్సు కోసం, ఈ గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకుపోవడం కోసం సర్పంచ్‌గా గెలిచి ఎనలేని సేవలు చేశారని, ఆనాడు గ్రామంలో ఉన్న వెట్టి చాకిరికి వ్యతిరేకంగా, బానిసత్వానికి వ్యతిరేకంగా ముందుండి పోరాటం చేశారని వారు అన్నారు. ఈ గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధిని చూసి ఓర్వలేని వారు నరహంతకు నక్సలైట్లతో హత్య చేయించారు. జగన్నాథం ఆశయాస్ఫూర్తితో ఈ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి తీసుకుపోవడం కోసం నిరంతరం కృషి చేస్తున్నామనిఅన్నారు. ఈ గ్రామంలో జగన్నాథం మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించబోతున్నామని, అభివృద్ధి చేయడమే జగన్నాథంకిచ్చే నిజమైన నివ్వాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి కవిడే సురేష్,సిపిఎం నాయకులు పబ్బు నారాయణ, సిర్పంగి శ్రీరాములు,నారి రామస్వామి దేశపాక బాబు, జంగయ్య,పబ్బు యాదగిరి, గంజి శ్రీనివాస్ తొరుపునూరు శంకరయ్య, ఎండి నహీమ్, దేశపాక రవి ఏరువ వెంకటేశం, పబ్బు యాదయ్య, సిర్పంగి ఎల్లయ్య,కొండే నరసింహ, మందుల యాదయ్య, శేఖర్, నల్లగంటి ముత్యాలు, పబ్బునర్సింహా,దేశపాక సర్వయ్య, రాసమల్ల మహేష్, పబ్బు శ్రీకాంత్,చర్క బాలరాజు, కొమ్ము ముత్యాలు, రావుల ఈశ్వరయ్య, ఆనగంటి గణేష్ ఎరువ మహేష్ మద్దెల కనిల్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను

# 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి

## డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు నియోజకవర్గంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి అని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి స్థానిక తహసీల్దార్ ఏం.నరేందర్ కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్య, వైద్యం రంగాలలో మునుగోడు మండలం చాలా వెనుకబడి ఉందని అవేదన వ్యక్తం చేశారు. అన్నీ రంగాలలో మునుగోడును అభివృద్ధిని చేయడానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకొవలన్నారు. పేరుకే నియోజకవర్గ కేంద్రంగా ఉందని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని ఆయన అన్నారు. మునుగోడు మండలంలోని వివిధ గ్రామాల నుంచి పై చదువుల కొరకు వివిధ మండలాలకు విద్యార్థులు నిత్యం వెళ్తున్నారని, అలాగే సరైన ఆసుపత్రి లేకపోవడం వల్ల విచ్చలవిడిగా ప్రైవేట్ ఆసుపత్రులు ప్రజల దగ్గర నుంచి డబ్బును సొమ్ము చేసుకుని వైద్య వ్యాపారాన్ని యదేచ్ఛగా నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి యాసరని వంశీకృష్ణ, యాదయ్య పాల్గొన్నారు.

# ఘనంగా జైవీర్ జన్మదిన వేడుకలు



నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ పుట్టినరోజు పురస్కరించుకుని మండల వ్యాప్తంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు దాదాపుగా అన్ని గ్రామాల్లో జైవీర్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంకతి సత్యం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంకతి సత్యం మాట్లాడుతూ ఎమ్మెల్యే జై వీర్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందనీయమన్నారు. వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ కార్య కర్తలు, నాయకులు, జై వీర్ అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందికొండ మట్టారెడ్డి, మెరుగు మధు, ఉన్నం శ్రీనివాసరావు, కుందూరు లక్ష్మారెడ్డి, నిడమనూరు గ్రామ శాఖ అధ్యక్షుడు సతీష్ పాల్గొన్నారు.



**కొండమల్లేపల్లి :** నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి జైవీర్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్‌లో రాజకీయంగా ఉన్నత పదవులు ఆశించాలని కోరడం జరిగింది.

# స్వర్ణ గిరిలో స్వామివారికి 'తోమాల సేవ'

(మొదటిపేజీ తరువాయి)

రంగురంగుల పుష్పమాలలతో తోమాల సేవను ఘనంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి వేయి నామాలను స్తుతిస్తూ సహస్రనామార్చన నిర్వహించారు. ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు శ్రీ పద్మావతి అమ్మవారిని ఆలయంలోని లక్ష్మీ మంటపంలో కొలువు తీర్చి నవకలశ పూర్వక పంచామృతాభిషేకం ఘనంగా నిర్వహించారు స్వర్ణగిరి క్షేత్రం దసరా శరన్నవరాత్రి ఉత్సవాలతో భక్తులకు కనివిందు చేస్తున్నది. ఉత్సవాలలో ఆరవ రోజున నేడు శ్రీమాతా శ్రీ ధాన్య లక్ష్మీ అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. తదుపరి అర్చక స్వాములు శ్రీ ధాన్య లక్ష్మీ అమ్మవారి హవనం నిర్వహించారు హవనం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్వర్ణగిరి శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారిని మణిమయ వజ్ర శోభిత స్వర్ణ ఆభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి శ్రీవారి వైభోత్సవ మండపం నందు కొలువు తీర్చి శ్రీ స్వామివారి నిత్య కళ్యానమహోత్సవాన్ని అర్చకస్వాములు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్నితిలకించి మంత్రముగ్ధులైనారు. ప్రతిరోజు స్వర్ణగిరిలో జరుగుతున్న అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3200 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో ఆరవ రోజున శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో శ్రీ పద్మావతి అమ్మవారు శ్రీ ధాన్య లక్ష్మీ అమ్మవారి అవతారంలో తిరువీధి ఉత్సవంలో మేళతాళ మృదంగ మంగళ ధ్వనులమధ్య మాడ వీధులలో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. అనంతరం సహస్ర దీపాలంకార మండపంలో శ్రీ ధాన్య లక్ష్మీ అమ్మవారి అవతారంలో సహస్ర దీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు శ్రీ ధాన్య లక్ష్మీ అమ్మవారిని కన్నుల పండుగగా దర్శించుకుని తన్మయులైనారు. స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య సన్నిధిలో శ్రీ అష్టలక్ష్మి మండపంలో అమ్మవారిని స్వర్ణాభరణాలతో, పట్టు పీతాంబరాలతో, పూలమాలలతో అలంకరించి శ్రీ లక్ష్మీ అష్టోత్తర శతనామావళిని పఠనం చేస్తూ అమ్మవారికి కుంకుమార్చన. సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం అర్చకస్వాములు మహా మంగళహారతులు సమర్పించారు. మంగళవారం స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# నేరేడుచర్లలో ఓ వ్యక్తి ఆత్మహత్య



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : నేరేడుచర్ల పట్టణంలోని చింతబండ కాలనికి చెందిన ఎడ్ల సైదులు (44) కుటుంబ ఆర్థిక పరిస్థి తి సరిగా లేకపోవడం వలన మనస్తాపం చెంది తన ఇంట్లో ఎవరూ లేని సమయం లో సోమవారం రాత్రి ఫ్యాన్‌కి చీరతో ఉరివేసుకొని ఆత్మ హత్య చేసుకుని చనిపో యినట్లు నేరేడుచర్ల ఎస్సై ఎ.రవీందర్ నాయక్ మంగళవారం తెలిపారు. మృతుని భార్య జానమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు. మృతునికి ఒక కూతురు,ఒక కుమారుడు ఉన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

(మొదటిపేజీ తరువాయి)

దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రాములు నాయక్, ఎస్బీ డీఎస్పీ రమేష్, నల్గొండ డీఎస్పీ శివ రాం రెడ్డి, సైబర్ క్రైమ్ డిఎస్పి లక్ష్మీనారాయణ, ఏఓ శ్రీనివాస్, సుపర్డెంట్ సబిత, సిఐ రాజశేఖర్ రెడ్డి, ఆర్ఐలు సురప్ప నాయుడు, సంతోష్, శ్రీనివాస్, నరేష్, మహిళా యస్.ఐలు శ్రావణి, మమత, డీపీఓ మహిళా సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

(మొదటిపేజీ తరువాయి)

రక్తదానం శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా కర్నాటి లింగారెడ్డి, తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, గడ్డంపల్లి వినయ్ రెడ్డి, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ తిరుమలకొండ అన్నపూర్ణ, ఇర్ల రామకృష్ణ, ఉంగరాల శ్రీను, పగడాల నాగరాజు,బాలాజీ నాయక్, ఖాసీం, మద్దాల భాను అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బహుజనుల రాజ్యాధికారం కోసం లక్ష మందితో బహిరంగ సభ

(మొదటిపేజీ తరువాయి)

పరిపాలిస్తోందని గత పదేళ్లుగా దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం పాలన చూసిన దళిత, బహుజన ప్రజలు బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాల పరిపాలన పై తెలంగాణ రాష్ట్రంలో విశ్వాసం కోల్పోయి ఉన్నారన్నారు. దళిత బహుజనులకు సామాజిక అణిచివేత ఆర్థిక, రాజకీయ రూపాలలో జరుగుతుందన్నారు. అతి తక్కువ జనాభా కలిగిన అగ్రవర్ణాలు, అత్యధికంగా ఉన్న బహుజన వర్గాలను పరిపాలిస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బహుజన లెఫ్ట్ ఫ్రంట్‌ను అధికారంలోకి తీసుకువచ్చే క్రమంలో, 2025 ఫిబ్రవరిలో లక్ష మంది బహుజన ప్రజలచే భారీ బహిరంగ సభ నిర్వహించి బి.ఎల్.ఎఫ్. శక్తి ప్రదర్శన చేయనున్నామని దీనికి బి.ఎల్.ఎఫ్. భాగస్వామ్య రాజకీయ పార్టీలైన ప్రజా పోరాట సమితి (పిఆర్‌పిఎస్) ఎంసిపిఐ (యు), బహుజన కమ్యూనిస్టు పార్టీ (బిఎల్‌పి) వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా, సిపిఐ ఎంఎల్ (రెడ్ స్టార్) సిపిఐ ఎంఎల్ (రెడ్ ఫ్లాగ్) 7 రాజకీయ పార్టీలు గురుతర బాధ్యతను నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. బిసిపి రాష్ట్ర కార్యదర్శి కె.పర్వతాలు, ప్రజాపోరాట సమితి రాష్ట్ర అధ్యక్షు నూనె వెంకట్ స్వామి, ఎంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్యలు మాట్లాడుతూ "ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి వివిధ రాజకీయ పక్షాల నుండి 20వేల మందిని సమీకరించాలని దానికి తగిన విధంగా నియోజకవర్గ స్థాయిలో బి.ఎల్.ఎఫ్. భాగస్వామ్య రాజకీయ పార్టీ కార్యకర్తల సమావేశాలు నిర్వహించాలని, నవంబర్ 15 నాటికి వీటిని పూర్తి చేయాలని వారన్నారు. ఆ తర్వాత గ్రామస్థాయి వరకు సమావేశాలు నిర్వహించి, లక్ష మంది సమీకరణ కోసం పూర్తిస్థాయి సన్నాహాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో రాయబండి పాండురంగాచారి, జక్కుల నర్సింహ్మా, పిఆర్‌పిఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకులు వరికల్ గోపాల్, సీస శ్రీనివాస్ గౌడ్, మైలారం జంగయ్య, వట్టిపల్లి సుదర్శన్, మైలారం సుదర్శన్, గ్యార సాలయ్య, జిల్లా శేఖర్, మామిడి చంద్రయ్య, రెడపాక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్సీ ఫలితాలతో వర్గీకరణ అమలు చేయాలి

నడిగూడెం, మేజర్‌న్యూస్ : ఈ నెల 9లోపే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేసి డీఎస్సీ పోస్టులు భర్తీ చేయాలని ఏమ్ఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ పందిటి నవీన్ కుమార్ అన్నారు.మంగళవారం మండల కేంద్రం లో పాత్రికేయులతో మాట్లాడుతూ ఈనెల 9న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకలు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యం లో నల్ల జెండాలతో జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.వర్గీకరణ అమలు చేయక పోవడం వల్ల 200 పోస్టులే ఎస్సీలకు వచ్చాయన్నారు.వర్గీకరణ అమలు చేయక పోవడం వల్ల మాదిగ ఉప కులాల కు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.ఈ సమావేశంలో ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ వంశీ విజయ్,నిఖిత్, రాహుల్, అవినాష్, శ్రీపతి, నిఖిల్‌న్నారు.

# బతుకమ్మ వేడుకలు

గుండాల, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో బతుకమ్మ బండపై సద్దుల బతుకమ్మ మంగళవారం ఘనంగా నిర్వహించారు. గుండాలలో ఏడవరు సద్దుల బతుకమ్మ ఆగడంఇక్కడ ఆనవాయితీ ఇందులో భాగంగా నిర్వహించిన సద్దుల బతుకమ్మ ఉత్సవాల్లో ఆలేరు మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఉత్సవాల్లో పాల్గొని మహిళతో ఆడిపాడి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రాంతంలో ఏడవ రోజు బతుకమ్మ ఆడుకోవడం చాలా ఆనందంగా ఉందని ఇందులో పాలుపంచుకొని మీ అందరితో ఆడి పాడినందుకు నాకు ఎంతో సంతోషంగా ఉందని గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు దేవతల బండపై బతుకమ్మ ఆడే విధంగా అన్ని రకాల ఏర్పాటుచేసిన గ్రామపంచాయతీ సిబ్బందిని పంచాయితీ కార్యదర్శిని అభినందించారు. వీరితోపాటు మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి కుంచాల సుశీల అంజి రెడ్డి, మాజీ సర్పంచులు మాధరమైన సునీత శ్రీనివాస్, కన్నబోయిన మల్లేశ్వరి, మాజీ ఎంపీటీసీ మధురబోయిన యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

**రామన్నపేట :** రామన్నపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని, వి.వెంకటరమణ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు.ఈ ఉత్సవాలలో ప్రాజెక్ట్ పరిధి లోని, రామన్నపేట వల్లిగోండ, చౌటుప్పల్, నారాయణపురం మండలలోని, ఐసిడిఎస్ సూపర్ వైసర్లు,అంగాన్ వాడీ టిచర్లు రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ మీర్జా సమీరా, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు హేమలత, బాల మణీ, ధనమ్మ, సుర్యకళ, శ్రీదేవి, సువర్ణ, నీర్మల, పారిజాత, రామన్నపేట, వలిగొండ, చౌటుప్పల్, నారాయణపురం మండలాల్లోని అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

**నడిగూడేం :** మండల కేంద్రం లోని సమాజిక ఆరోగ్య కేంద్రం లో మంగళవారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో వైద్య శాల సూపరిన్ డెంట్ విద్యాసాగర్,డా ఫనీశ్వర్,భరత్ రెడ్డి, విజయ, జి.విజయ,బుజ్జి సిబ్బంది పాల్గొన్నారు.


# గ్రామాలను మున్సిపాలిటీగా చేస్తే పేదలు ధనవంతులు అయ్యారా ?

## మున్సిపల్ ప్రాంతాలలో ఉపాదిహామి పనులు కల్పించాలి

## సిపియం జిల్లా కార్యదర్శి జహంగీర్

మోత్కూర్, మేజర్‌న్యూస్ : గ్రామాలను మున్సిపాలిటీలుగా చేస్తే పేదలు ధనవంతులు అయ్యారా అని, అన్ని మున్సిపల్ ప్రాంతాలలో ఉపాదిహామి పనులు కల్పించాలని సిపియం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో సిపియం పట్టణ రెండవ మహాసభ రాచకొండ రాములమ్మ, కృష్ణ రెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో మున్సిపల్ ప్రాంతాలలో ఉపాదిహామీ పథకం ఆదర్శవంతంగా అమలుచేస్తున్నారని, తెలంగాణలో ఎందుకు అమలుచేయరని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అనేక గ్రామాలను కలిపి మున్సిపాలిటీలు ఏర్పాటుచేసినంత మాత్రాన ప్రజలు కోటీశ్వర్లుగా ధనవంతులుగా ఎలా మారుతారని అన్నారు. అన్ని మున్సిపాలిటీలలో ఉపాది హామీ పనులు ప్రారంభించి పేదలకు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు, సిపియం జిల్లా నాయకులు పైళ్ల యాదిరెడ్డి, పట్టణ కార్యదర్శి కూరపాటి రాములు, నాయకులు మెతుకు అంజయ్య, నర్సింహా, తాహెరా, పిచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దసరా వచ్చింది... వెలుగులు తెచ్చింది



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : గత ఆరు నెలలుగా అందాకారంలో మగ్గిపోతున్న గ్రామాలకు దసరా కొత్త వెలుగులు తెచ్చింది. వీధి దీపాలు చెడిపోయి ఇంతకాలం చీకట్లో ఉన్న గ్రామాల్లో దసరా సందర్భంగా గత కొద్ది రోజులుగా కొత్త దీపాలు అమర్చుతున్నారు. దీంతో శాలిగౌరారం మండలంలోని 24 గ్రామ పంచాయతీలల్లో 2500 కొత్త వీధి దీపాలు అమర్చ తుండటంతో రాత్రి వేళ వీధులు వెలుగులు విరజిమ్ము తున్నాయి. గతేడాది దసరా సందర్భంగా వేసిన దీపాలు ఆరు నెలల్లో పై మాడిపోయాయి. వీటికి తక్షణమే మరమ్మతులు చేయించడం లేదా, కొత్త బల్బులు వేయించాల్సిన పంచాయతీలు ఆ విషయం మర్చిపోయాయి. మండల కేంద్రమైన శాలిగౌరారం లోను ఆరు నెలలుగా అందాకారమే ఉందంటే అర్థం చేసుకోవాలి. పరిస్థితి ఎంత తీవ్రంగా ఉండేదో.పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు పాలనలో వీటిపై శ్రద్ధ చూపలేదు. పంచాయతీలకు నెల నెలా రావాల్సిన నిధులు రాకపోవడంతో తామేమి చేయలేకపోయామని పంచాయతీ కార్యదర్శులు చెప్పారు. దసరా సందర్భంగా తప్పనిసరిగా వీధి దీపాలు వేయాలన్న సంప్రదాయం చాలా కాలంగా ఆనవాయితీగా వస్తుంది. దీంతో గ్రామపంచాయతీలల్లో సమస్య కనుమరుగైంది.

# సీఐని సన్మానించిన మణికంఠ గౌడ్



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి ఎస్‌ఐ నుండి సిఐగా పదోన్నతి పొందిన సంతోష్ కుమార్‌ని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన బీజేవైఎం జిల్లా నాయకులు బూరుగు మణికంఠ గౌడ్, సాదినేని ఉపేందర్, తోటకూర వెంకటేష్, సిద్ధం దయానంద్.

# స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పనిచేయాలి

## బిజేపీ జిల్లా కార్యదర్శి బోడిగే అశోక్ గౌడ్

మునుగోడు, మేజర్‌న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా బిజెపి శ్రేణులు పనిచేయాలి అని బిజేపీ జిల్లా కార్యదర్శి బోడిగే అశోక్ కుమార్ గౌడ్ కోరారు. మంగళవారం మండలంలోని కిష్టాపురం గ్రామంలో 142,143 పోలింగ్ బూతులలో బిజేపీ సీనియర్ నాయకులు వేదాంతం గోపీనాథ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై స్వచ్ఛందంగా బిజెపి పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మునుగోడు మండల అధ్యక్షులు పెంబల్ల జానయ్య,రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి, శక్తి కేంద్ర ఇంచార్జ్ చోల్లేటి బ్రహ్మ చారి, మండల ఉప అధ్యక్షులు బొమ్మకంటి నర్సింహ, నాయకులు కంభంపాటి నర్సింహ, పందుల యాదయ్య, నెల్లికంటి రమేష్, ఒడిగా స్వామి, నర్సింహ, నందిపాటి రవి కుమార్, రాజు పాల్గొన్నారు.



# గ్రామీణ ఉపాధి హామీ నిధులతో సిసి రోడ్డు నిర్మాణం



పాలకీడు, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం జాన్ పహాడ్ గ్రామపంచాయతీ కొత్త తండా గ్రామంలో మాజీ జడ్పిటిసి బుజ్జి మోతిలాల్ నాయక్ ఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధుల నుండి 5 లక్షల రూపాయలుతో కొత్త తండా గ్రామంలో సిసి రోడ్ నిర్మాణ ప్రారంభోత్సవాన్ని పాలకవీడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యన్.వి.సుబ్బారావు మాజీ యంపిపి భూక్యా గోపాల్ నాయక్‌తో కలిసి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జ్యోతి ఉమా మైనారిటీ నాయకుడు బాల సైదా అల్లావుద్దీన్ యూత్ కాంగ్రెస్ శ్రీకాంత్ శేషు, చంటి మల్లేష్ సీనియర్ నాయకుడు కోటయ్య, కృష్ణ, జాను, శంకర్, రామారావు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు ప్రసాదం అందజేసిన వాకిటి అనంతరెడ్డి



వలిగొండ, మేజర్‌న్యూస్ : మాజీ జెడ్పీటీసీ వాకిటి పద్మ ఆనంతరెడ్డి ప్రముఖ పుణ్యక్షేత్రాలు పూరిజగన్నాథ దేవాలయం కాశి దేవాలయం అయోధ్య రామ మందిరం అలహాబాద్‌లో త్రివేణి సంగమం పుణ్యక్షేత్రాలల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి దైవదర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మండల కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యే కు శాలువాతో కప్పి సన్మానం చేసి లడ్డు ప్రసాదం అందజేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, అరూరు గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, బత్తిని సహదేవు. తుమ్మల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



ఆత్మకూరు ఎం, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(యం) మండలం ఉప్పలపహడ్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన లింగాల శ్రీనివాస్ గౌడ్ ఇటీవల ఆనారోగ్య కారణంగా మరణించాడు వారి కుటుంబానికి కేహెచ్‌ఆర్ ఫౌండేషన్ అధినేత బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో రూ 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని మాజీ సర్పంచ్ గుమ్మడవెల్లి మల్లయ్య వారి కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ఉపాధ్యక్షులు తాళ్లపల్లి రాములు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నం శ్రీనివాస్, వరకంతం సుదర్శన్ రెడ్డి, ఎండి మహిబుబు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.ఆర్.ఒడిశా దాబాను ప్రారంభం చేసిన బుర్రి శ్రీనివాస్ రెడ్డి

## – ఆర్‌ఆర్ ఒడిశా దాబా హెూటల్ ప్రారంభం



నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ పట్టణంలోని పానగల్ బైపాస్ రోడ్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన ఆర్‌ఆర్ ఒడిశా దాబా హోటల్‌ను మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పానగల్ బైపాస్‌లో దాబా హెూటల్లో ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దాబా హెూటల్ కి వచ్చే వినియోగదారులకు న్యాయమైన ఆహార పదార్థాలు అందించాలని హెూటల్ యజమాన్యాన్ని కోరారు. అనంతరం హెూటల్ యజమాన్యం మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, 18వ వార్డు కౌన్సిలర్ గడిగ హిమబిందు శ్రీనివాస్, ఒడిశా ధాబా నిర్వాహకులు రహీమ్ ఖాన్ పాల్గొన్నారు.

## పాండురంగారావు మిత్రమండలి ఆధ్వర్యంలో

# కాపుగల్లో పశు వైద్య శిబిరం





కోదాడ, మేజర్‌న్యూస్ : కాపుగల్లు గ్రామంలో ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్ ముత్తవరపు పాండు రంగారావు, ఆయన మిత్రమండలి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని పాండు రంగారావుతో పాటు జిల్లా పశువైద్యాధికారి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ముత్తవరపు పాండురంగారావు మాట్లాడుతూ కోదాడలోనే అతి పెద్ద గ్రామ పంచాయితీ అయిన కాపుగల్లులో పశువైద్యాధికారి లేకపోవడంతో గ్రామ రైతులు ఇబ్బందులు పడుతున్నారని, దీనితో తాను, తన మిత్ర మండలితో కలిసి ఉచితవైద్య శిభిరం ఏర్పాటు చేసి, వైద్యలతో అవసరమైన మందులు పంపిణి చేసినట్లు తెలిపారు. గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు అని, గ్రామంలో వ్యవసాయం, పశుసంపద ఉంటేనే రైతులు ఆర్థికంగా మంచి స్థితిలో ఉంటారని, వారికి అండగా ఉండాలని ద్యేయంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ పశువైద్య శిభిరంలో పాల్గొన్న పశు వైద్యాధికారులు రైతులకు సూచనలు,సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ తొండపు సతీష్, అసిస్టెంట్ డైరెక్టర్ పెంటయ్య, రామారావు మరి గ్రామ రైతులు పాల్గొన్నారు. పశు వైద్య శిబిరం ప్రారంభిస్తున్న జిల్లా అధికారి శ్రీనివాస్, పాండురంగారావు పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ద్వారా మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాలు యాదవ్ అందజేశారు. గ్రామానికి చెందిన బింగి ధనకోట గుండెపోయిన బాలకృష్ణలకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లెబోయిన కుమార్, గుండెబోయిన ప్రవీణ్, తునికి మధుకర, కసిర బోయిన శ్రీకాంత్, గుండెబోయిన భరత్, రాసాల జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# మహా లక్ష్మి దేవి అవతారంలో దుర్గామాత



వలిగొండ, మేజర్‌న్యూస్ : శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీ దుర్గా అమ్మవారు మంగళవారం మహా లక్ష్మి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామ పురోహితులు అర్చకుల నంది బట్ల లక్ష్మి నారాయణ శాస్త్రి,శ్రీకర్ శర్మ శాస్త్రి ఆద్వర్యంలో మహా రుద్ర హెూమం ఘనంగా నిర్వహించంగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి రుద్ర హెూమం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శీష్టి సతీష్,ఉపాధ్యక్షులు మాటూరి శివకుమార్, మైసోళ్ళ శ్రీకాంత్, జనరల్ సెక్రెటరీ తోట శేఖర్, సలహాదారులు మాటూరి కృష్ణ, పాతకోట నరేష్, కార్యదర్శిలు నాగెల్లి పాండు మైసోళ్ళ వేణు, మైసోళ్ళ ప్రవీణ్, మధు, ఆమనగంటి అరవింద్, మాటూరి ప్రభాస్, నితిన్, యశ్వంత్, సన్నీ, సూర్వీ శివ, సాయి, శిష్టి కౌశిక్, మహిళలు సోదరీమణులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ ప్రకాష్

**నేరేడుచర్ల :** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నేరేడుచర్ల పట్టణంలోని



నరసయ్య గూడెం, ఆటోనగర్ లలో నెలకొల్పిన అమ్మవారి ఉత్సవ మూర్తుల పీఠాల వద్ద నిర్వాహకులు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదానాన్ని స్వీకరించేందుకు భక్తులు బారులు తీరారు. ఈ అన్నదాన కార్యక్రమాలను మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, వైస్ చైర్మన్ అలక సరిత, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొణతం చిన వెంకటరెడ్డిలు లాంఛనంగా ప్రారంభించారు. అంతకుముందు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, కౌన్సిలర్లు రణపంగ నాగయ్య, లలితా భరత్, కొమ్రరాజు నరేష్, కొణతం సత్యనారాయణరెడ్డి, జయ బాబు, కట్టా గణేష్ రెడ్డి, మలిగిరెడ్డి మల్లారెడ్డి కంపసటి అంజయ్య, శ్యామసుందర్ రెడ్డి, కసిరెడ్డి మాధవరెడ్డి దుర్గారావు, రాగిరెడ్డి గోపాలరెడ్డి కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



**చింతపల్లి :** చింతపల్లి మం డలం కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో దుర్గామాతకు వివిధ మండపాల వద్ద నిర్వాహకులు ప్రత్యే క పూజలు నిర్వహిం చారు. కురుమేడులో దుర్గామాతకు కరెన్సీ నోట్లతో ప్రత్యేకంగా అలంకరణ చేశారు. మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లోని రామ లింగేశ్వర స్వామి దేవాలయంలో దుర్గామాతను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్, కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు, వ్యాపారస్తులు పాల్గొన్నారు స్వామీజీల ప్రవచనాలతో పాటు హెూమ కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమంలు నిర్వహిస్తున్నట్లు చైర్మన్ తెలిపారు. మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లోని త్రిశూల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమ్మవారికి పూజా కార్యక్రమం నిర్వహించారు. మాల్ మార్కెట్లోని శ్రీ గాయత్రి పీఠంలో మంగళవారం శుద్ధ సప్తమి పూర్వాషాడ నక్షత్రం సందర్భంగా మహాకాళి దేవిగా అలంకరించినట్లు గాయత్రి పీఠం వ్యవస్థాపకులు క్రోవిడి సాయిబాబా శాస్త్రి తెలిపారు. వారి కుటుంబ సభ్యులు, భక్తులు తదితరులు ఉన్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



**కోదాడ :** కోదాడ పట్టణంలోని నయానగర్ మదర్ తెరిసా స్కూల్ సమీపాన దేవీ నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుపుతున్నారు. ఆరవ రోజు మంగళవారం అమ్మవారు భక్తులకు శ్రీ మహాలక్ష్మి దేవి రూపంలో దర్శనం ఇచ్చింది.వేద పండితులు, భక్తులు అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం తీర్థ, ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నయా నగర్ దేవి నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



**నూతనకల్ :** దేవి శరన్ననవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలో ప్రతిష్టించిన దుర్గామాతకు మంగళవారం భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మహాలక్ష్మి దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు నైవేద్యాలు సమర్పించారు. మండల కేంద్రంలోని శ్రీమాతా ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాతకు పురోహితులు శ్రీరాం శర్మ ఆధ్వర్యంలో బత్తిని లింగయ్య మల్లికాంబ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మారగాని రమేష్ గౌడ్, బత్తిని మనోజ్, బొడ్డుపల్లి ఉదయ్, కాముని కిరణ్, లింగన్న, మహేందర్, పండు, శ్యామ్, మహేష్, ప్రవీణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

**తుర్కపల్లి :** తుర్కపల్లి మండలం లోని మ పల్లె పహాడ్ గ్రామాన్ని చల్లంగా చూడు



తల్లి, ఎల్లవేళలా మా వెంట ఉండి గ్రామస్థులు కోరుకున్న కోరికలను తీర్చాలని శ్రీ దుర్గా భవాని సేవాసమితి సభ్యులు దుర్గామాతను మంగళవారం దుర్గ భవాని సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో గ్రామస్తులు అశ్వయుజ శుద్ధ పంచమి షష్టి రోజున చండీ హెూమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో అమ్మవారికి తెలుపు వర్ణం అలంకరణతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ అనంతరం చండీ హెూమాన్ని నిర్వహించారు. పూర్ణాహుతి కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు. వారికి నైవేద్యంగా రవ్వ కేసరి చెక్కర పొంగలి సమర్పించారు. భక్తులు తమ తమ కోరికలను కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ రాళ్ల బండి లంకేశ్వర చార్యులు, పురోహితులు బ్రహ్మశ్రీ పత్తిపాక శాంతన్, బ్రహ్మశ్రీ నల్ల నాగుల రామకృష్ణ, బ్రహ్మశ్రీ వినోద్ ఆచార్య ,మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి, జాల మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, జస్వంత్, మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు నాయక్ లంబడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్య సంతోష్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ గౌరీనాథ్, రాళ్ల బండి సుగ్రీవ చారి, గురు శ్రీశైలం పత్తేపురం మహేందర్, పొంగల బాలస్వామి, జూపల్లి కనకరాజు, జాగిల్లపురం బాలకృష్ణ, భూశెట్టి అశోక్, భోగ శంకర్, పెద్ద బాలయ్య, కుమ్మరి మల్లయ్య, మహేష్, భాస్కర్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈ నెల 10 హైదరాబాద్ క్లబ్‌లో ఆవిర్భావ దినోత్సవం

## బొమ్మరబోయిన కేశవులు



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : సమాచార హక్కు చట్టం-2005 ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకుని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 10 వ తేదిన హైదరాబాద్లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించే సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవం సదస్సు కరపత్రంను నల్గొండ కలెక్టర్ సి.నారాయణరెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూర్ణచంద్రలు ఆవిష్కరించారు. సోమవారం నల్గొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో కరపత్రం ఆవిష్కరించించి సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ డా.బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అమలు లోకి వచ్చి 19 సంవత్సరాల పూర్తి చేసుకుందని చెప్పారు. 2009 లో ఏర్పాటు చేసిన సమాచార హక్కు పరిరక్షణ సమితి యేటా సమాచార హక్కు చట్టం పై అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సులు, సమావేశాలు నిర్వహిస్తున్నదని చెప్పారు. దీనిలో భాగంగా ఈ సారి సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమాచార హక్కు చట్టం సామాన్యుడికి చుట్టం అని, అవినీతి అధికారులపై వజ్రాయుధం అని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో జనవాహిని చేతిలో సమాచార హక్కు చట్టం పాశుపతాస్త్రం అని వివరించారు. తమ సంస్థ సమాచార హక్కు పరిరక్షణ సమితి స్థాపించిన నాటి నుంచి సమాచార హక్కుపై గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజలను చైతన్యం చేస్తూ ముందుకు పోతున్నదని తెలిపారు. 2023 మార్చ్ 1 వ తేది నుంచి దేశంలోని వివిధ రాష్ట్రాలలో సమాచార హక్కు పరిరక్షణ సమితి కమిటీలను ఏర్పాటు చేసి కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ప్రజలందరూ చట్టం పై అవగాహన పెంచుకుని అవసరమైనప్పుడు ఉపయోగించుకోవాలని సూచించారు. తాము సమాచార హక్కు పరిరక్షణ సమితి కి అనుబంధంగా ఎలక్షన్ వాచ్ కమిటీ ఏర్పాటు చేసుకుని అన్ని ఎన్నికలలో జరిగే అక్రమాలు అరికట్టి ఓటింగ్ శాతం పెంచాలనే లక్ష్యంతో పనిచేస్తూ ప్రజాస్వామ్యం బలోపేతానికి కృషిచేస్తున్నమని చెప్పారు. పారదర్శక పాలన, జవాబుదారీతనం కోసం కృషి చేస్తున్న సమాచార హక్కు పరిరక్షణ సమితి నిరంతరం ప్రజలకు వెన్నుదన్నుగా ఉంటూ వారు అభ్యున్నతికి కృషిచేస్తానని తెలిపారు. ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు తమను ఆశీర్వదించి ఈ నెల 10 వ తేదిన సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించే సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జలసాధాన సమితి జాతీయ అధ్యక్షులు దుశ్యర్ల సత్యనారాయణ, సైదులు, మేఖల శ్రీహరి, కాడబోయిన సాయి, మల్లయ్య, శంకర్, రాంబాబు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గెలుపొందిన జట్టులకు బహుమతులు అందజేసిన బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో యాదగిరిగుట్ట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన జట్టులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ట్రోఫీలు అందజేశారు. మొదటి బహుమతి రూరల్ పోలీసుల జట్టుకు, రెండవ బహుమతి ట్రాఫిక్ పోలీసుల జట్టుకు, మిగతా జట్టులకు కన్సోలేషన్ బహుమతులు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తూనికలు కొలతలు... పట్టని ప్రజల వెతలు



నకిరేకల్, మేజర్‌న్యూస్ : నిత్యజీవితంతో మమేకమైన అనేక సేవలు తూనికలు కొలతల శాఖతో ముడిపడి ఉన్నాయి. ప్రజలకు నాణ్యమైన సరుకులు సక్రమంగా అందుతున్నాయో లేదా అని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం తూనికల్లో మోసాలు నివారించడం అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేయడం ఇతరత్రా పనులు చేయాల్సిన శాఖ ఇది. అయితే ప్రస్తుతం ఇది నామ్కే వాస్తుగా మారింది. సిబ్బంది కొరత ప్రధాన కారణంగా ఉంది.

***తనిఖీలు అంతంత మాత్రమే***

పెట్రోలు బంకులలో ఇతర వ్యాపారులలో అనుమతులేని వ్యక్తులు కొందరు వ్యాపారం చేస్తూ కాంటాలను ఉపయోగిస్తున్నారు. కాంటాలకు సరైన రెన్యువల్ చేయడం లేదని ఆరోపణ. సరియైన మానిటరింగ్ లేకపోవడం గమనహరహం. కొందరు ఇష్ట రీతిన విక్రయిస్తూ ప్రభుత్వానికి చెల్లించాల్సిన పనులు ఎగ్గొడుతున్నారని ఫిర్యాదులు ఉన్నాయి, ఇలాంటి అంశాలన్నింటినీ నివృత్తి చేస్తూ అక్రమార్కులపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఈ శాఖ అధికారుల దే. కానీ అది ఆచరణలో కనిపించడం లేదు కొత్తగా వచ్చిన వస్తు సేవల పన్ను విధానంతో వాణిజ్య పన్నుల శాఖ అధికారులు బాధ్యతలు మారిపోయాయి. దీంతో వినియోగదారుడు నష్టపోకుండా వ్యాపారుల అక్రమాలను అరికట్టే అందుకు తూనికలు కొలతల శాఖ అధికారుల పనితీరు కీలకంగా మారింది. జిల్లా పరిధిలో నల్లగొండ మిర్యాలగూడ మార్కెట్లు పెద్దవి. వాణిజ్య వ్యాపార సముదాయాలు ఎక్కువగా ఉంటాయి. హోటల్లు పెద్దపెద్ద కిరాణా దుకాణాలు వాహన షో రూమ్ లకు కొదవలేదు. తనిఖీలు తదనంతర చర్యలు కనిపించకపోవడంతో వినియోగదారులకు పూర్తిస్థాయిలో న్యాయం జరగడం లేదు. కొంతమంది వర్తకుల్లో కొందరు తమ అనుమతులు పునరు పునరుద్ధరించుకోవడం లేదు. తూనిక రాళ్లను క్రమం తప్పకుండా రెన్యువల్ చేయాల్సిన ఉన్న పర్యవేక్షణ కొరవడింది. ఫలితంగా కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని వాదనలు ఉన్నాయి. ఎటోచ్చి అమాయక వినియోగదారులే నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

***కొరవడిన సిబ్బంది కొరత***

నల్లగొండ జిల్లాలో 59 మండలాలు ఉన్నాయి. దీనికి తోడుగా యాదాద్రి భువనగిరి జిల్లాకు అధికారి ఇన్చార్జి కావడంతో పర్యవేక్షణ కొరబడుతుంది. అదేవిధంగా సిబ్బంది కూడా కొరత ఉండటంతో పర్యవేక్షణ లోపిస్తుంది. అధికారి సాంకేతిక సహాయకుడు ఇద్దరు తనిఖీలు చేపట్టడం సాంకేతిక పరంగా ఉన్న లోటుపాట్లను గుర్తించడం కేసులు నమోదు చేయడం జరిమానాలు విధించడం అధికారిక సమావేశాలకు హాజరవ్వడం ప్రగతి నివేదిక రూపొందించడం ఇత్యాది కార్యక్రమాలు నిర్వహించాలి. అదనంగా యాదాద్రి జిల్లాను ఇన్చార్జి ఇవ్వడంతో ఫలితంగా జిల్లాలో అన్ని మండలాలను తిరుగుతూ పర్యవేక్షణ చేపట్టడం కష్టసాద్యంగా మారింది. వ్యక్తిగత అవసరాలు నిమిత్తం ఎవరైనా సెలవు పెడితే పరిస్థితి మరింత దారుణం.

***గుర్తించడం కష్టమే***

ప్రభుత్వ కార్యాలయాలు అంటే ప్రజలకు అందుబాటులో ఉండాలి. వివిధ అవసరాల నిమిత్తం వచ్చేవారు సులభంగా గుర్తించేలా ఏర్పాటు చేయాలి. కానీ జిల్లా కేంద్రంలో ఉన్న తూనికల కొలతల శాఖ కార్యాలయాన్ని చాలామంది గుర్తించలేని స్థితిలో ఉంది. స్థానిక నల్లగొండ జిల్లా కేంద్రంలో మేకల అభినవ్ స్టేడియం ప్రాంతంలోని అద్దె భవనంలో ప్రస్తుతం కొనసాగుతుంది. ఇప్పటికే చూసినవారు మినహాయిస్తే కొత్తవారు దీన్ని గుర్తించడం కాసింత కష్టమే. ఎవరైనా ఫిర్యాదు చేయాలన్న ఇబ్బంది పడాల్సి వస్తుంది.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలగవద్దు


### మండల ప్రత్యేక అధికారి కె.మురళీ

### - సన్న రకం ధాన్యాన్నికి రూ.500 బోనస్ ప్రత్యేక కొనుగోలు కేంద్రాలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలగవద్దని మండల ప్రత్యేక అధికారి మరియు జిల్లా పంచాయతి అధికారి కె.మురళీ అధికారులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో రెవెన్యూ, వ్యవసాయ,ఐకెపి అధికారులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రబుత్వం సన్నాలకు మండలంలో ప్రత్యేక కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిందన్నారు. సన్నాలకు బోనస్ రూ. 500 ఇస్తుందన్నారు. దొడ్డు రకాలకు గ్రేడ్ ఏ రకానికి రూ. 2320, గ్రేడ్ బి రూ. 2300/- ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ప్రతి రైతు కష్ట పడి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అన్నీ మోసపోవద్దు అని రైతులను కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏలాంటి అక్రమాలకు పాల్పడిన క్రిమినల్ కేస్ లు ఉంటాయని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఎం.నరేందర్, ఎంపిడిఓ కె.పూజ,మండల పంచాయతీ అధికారి కె.స్వరూప రాణి,మండల వ్యవసాయ అధికారి ఏస్.పద్మజ, ఐకేపీ ఏపీఎం దాసరి మైసేస్వశ్వర రావు, ఏఈఓలు మాధగోని నరసింహ గౌడ్, పాలకురి యాదగిరి, ఎండీ వహీద్, మౌనిక ఐకెపి సిబ్బంది పాలకూరి అంజయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పిఆర్‌టీయు రాష్ట్ర ఉపాధ్యక్షునిగా కాసాని నాగేశ్వరావు ఎన్నిక



నడిగూడేం, మేజర్‌న్యూస్ : పిఆర్‌టీయు రాష్ట్ర ఉపాధ్యక్షునిగా మండలం లోని కరివిరాల ఆదర్శ పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యానిగా కాసాని నాగేశ్వరావు హైద్రాబాద్ లో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశం లో ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సంధర్భంగా నాగేస్వరావు మాట్లాడుతూ తన ఎన్నికకు సహాకరించిన రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. నాగేశ్వరావు ఎన్నిక పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

# బిజెపి శాఖ ఆధ్వర్యంలో ధర్నా



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలో పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు కర్ర ప్రవీణ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సింహం ద్వారా నుండి పాత గుట్ట రోడ్డు వరకు బ్రిడ్జిని నిర్మించారు. అయితే ఈ యొక్క బ్రిడ్జిని తొలగిస్తానని గత అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పట్టణ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. కానీ ప్రభుత్వం వచ్చి తొమ్మిది నెలలు అయినా కూడా ఇంతవరకు బ్రిడ్జిని తొలగించడం లేదు దీనివల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దేవాలయ అభివృద్ధి కోసం ఒకవైపు ఆస్తులను భూములను కోల్పోయి పట్టణ ప్రజలు బాధపడుతుంటే ఈ బ్రిడ్జి వల్ల వ్యాపారాలు జరిగాక జన సంచారం లేక తీవ్ర కష్టాలను ఎదుర్కొంటున్నారు. మీరు డ్రోన్లను పెట్టి వీడియోలు తీసి సొంత ప్రచారం చేసుకోవడం కాదు పట్టణంలో గల్లి గల్లి లో డ్రోన్లు తిప్పండి కార్లు తిరిగే పరిస్థితి వీధుల్లో కనిపించడం లేదు మొత్తం గుంతల మయంగా భారీ రంధ్రాలతో పట్టణ రోడ్లు ఉన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ఆ యొక్క బ్రిడ్జిని తొలగించి పట్టణంలో ఉన్నటువంటి రోడ్లను పునరుద్ధరించి ప్రజల సౌకర్యం కోసం కొత్త రోడ్లు నిర్మించాలని ఈ సందర్భంగా కర్రే ప్రవీణ్ డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాదురి అచ్చయ్య స్టేట్ సెల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి జిల్లా భానుచందర్ గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు బందారపు మల్లేష్ గౌడ్ ,బోడ రాధా పట్టణ బీజేవైఎం అధ్యక్షులు బోడబుచ్చిబాబు, ఓబిసి మోర్చా అధ్యక్షులు నెమ్మోజు నరేష్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు బూడిద నవీన్, రైతు మోర్చా అధ్యక్షులు సుడుగు రాజిరెడ్డి బీజేవైఎం పట్టణ ఉపాధ్యక్షులు వాల్మీకి అజయ్ ప్రధాన కార్యదర్శి పలుగుల సురేష్, ఆకుల దేవా, సీనియర్ నాయకులు రంగా సత్యం, గౌలికర్ జవహర్, గంటనారి నరేష్ దొమ్మట, నరేష్, సుడగాని శివ, శివరాత్రి వంశీ, శివరాత్రి శ్రీశైలం, గాదె వంశీ, బిట్టు భాను, ప్రవీణ్, పల్లపు శ్రీను గోపాల ప్రవీణ్ బొజ్జ శివ, రమేష్, రాఘవుల కార్తీక్, చింటూ, భీమగాని శ్రీకాంత్, శివరాత్రి అనిల్, కాలూరి విజయ్, దేవర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నదీ జలాలకు పూజ చేసిన ఎమ్మెల్యే

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ బిక్కేరువాగులోకి గోదావరి నది జలాలు రావడంతో మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే మందుల సామేల్ గోదావరి నది జలాలలో పూలు, పసుపు, కుంకుమలు వదిలి గంగాదేవికి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, వైస్ చైర్మన్ బి.వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు, పట్టణ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

### వరద బాధితుల సహాయార్థం

# రూ. 70 వేల చెక్కును డిసిసిబి బ్యాంకుకు అందజేత



తుంగతుర్తి, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన వరద బాధితుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్ సహాయ నిధికి తుంగతుర్తి నియోజకవర్గంలోని 7 ఫ్యాక్స్ సొసైటీలు పదివేల చొప్పున మొత్తం 70 వేల రూపాయలు చెక్కును తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆధ్వర్యంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం డిసిసిబి బ్యాంకుకు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ తుంగతుర్తి చైర్మన్ గుడిపాటి సైదులు, నూతనకల్ పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, జాజిరెడ్డిగూడెం ప్యాక్స్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి, తిరుమలగిరి ప్యాక్స్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, శాలిగౌరారం ఫ్రాక్స్ చైర్మన్ తాళ్లూరి మురళి, మోత్కూర్ ప్యాక్స్ చైర్మన్ పేలంపూడి వెంకటేశ్వర్లు, అడ్డగూడూరు ఫ్రాక్స్ చైర్మన్ నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్ట ఆక్టివిస్ట్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షునిగా బీసు భాషా గౌడ్



భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ : సమాచార హక్కు చట్ట ఆక్టివిస్ట్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షునిగా మోత్కూర్ మున్సిపాలిటీ చెందిన బీసు భాషా గౌడ్‌ను నియమించినట్లు ఆర్టిఏ ఆక్టివిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పి.ప్రవీణ్ కుమార్ ఆదివారం ప్రకటించినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు బీసు భాషా గౌడ్ తెలిపారు ఆదివారం మోత్కూర్లో విలేకరులతో మాట్లాడుతూ ఆర్టిఐ ఆక్టివిటీ సొసైటీ ద్వారా సమాచార హక్కు చట్టం దాని ఉపయోగంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఆర్టిఏ ఆక్టివిటీ సొసైటీ కృషి చేస్తుందని ప్రజలకు ప్రభుత్వానికి మధ్యన సారధిగా పనిచేయటానికి ఆర్టిఏ యాక్టివిటీ సొసైటీ పూర్తిస్థాయిలో ప్రజల పక్షాన చొరవ తీసుకుంటుందని ఆయన తెలిపారు జిల్లాలోని అన్ని మండలాల స్థాయిలో ఆర్టిఐ ఆక్టివిటీ సొసైటీ కమిటీలు వేయనున్నట్లు యువకులు ఉత్సావంతులు ముందుకు వచ్చి ఈ కమిటీలో చేరా పచ్చని ఆక్టివ్‌గా పనిచేయాలనుకునేవారు 9885967619 నెంబర్‌కు ఫోన్ చేసి సంప్రదించవలసిందిగా కోరారు.

## మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్‌కు సన్మానం



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : దేవరకొండ మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా కొండ మల్లేపల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పారీ సీనియర్ నాయకుడు పెద్దిశెట్టి సుధాకర్ నియమింపబడ్డారు.సోమవారం నాడు ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా మంగళవారం నాడు మండలానికి చెందిన పలువురు సన్మానం చేసారు.కాంగ్రెస్ పార్టీ తో తనకు 40 సంవత్సరాల అనుబంధం ఉందని దాన్ని గుర్తించి పార్టీ తనకు మార్కెట్ డైరెక్టర్ గా అవకాశమిచ్చిందని నాకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని,పదవికి పూర్తి న్యాయం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దిశెట్టి వసంత్ కుమార్, పన్నాల శ్రీనివాస్,జువ్వ వెంకటేశ్వర్లు, మండ శ్రీను, శివార్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్ర సందర్శన ప్రదర్శనకు హాజరైన దేశి డీలర్స్



మోతె, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లాకు చెందిన దేశీ కోర్సు డీలర్స్ కెవికె గడ్డిపల్లి నందు 48 వారాల శిక్షణ నిమిత్తం అందులో భాగంగా క్షేత్ర సందర్శన కోసం హైదరాబాదులోని రాజేందర్‌నగర్‌లో గల ఎన్ఐపిహెచ్ఎం (నేషనల్ ఇనిస్ట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్మెంట్) సందర్శన చేయడం జరిగినది. అందులో భాగంగా పురుగులు ఎలా నివారణ చేయాలి పురుగుమందుల అవశేషాలను పరీక్ష చేయుటకు విధివిధానాలు జీవనైరువులు తయారు చేయుట మొదలగునవి చూడడం జరిగినది. ఈ మీటింగ్‌కు ఫెసిలిటేటర్ శంకరరావు 40 మంది డీలర్లు హాజరైనారు.

## ఫేమస్ మొబైల్స్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు

భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ఫేమస్ మొబైల్ షాప్‌ను భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మంగళవారం ప్రారంభించరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు యువత వాణిజ్యతో పాటు అన్ని రంగంలో ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షఫీ అవైస్ చిస్తీ, యాదగిరి, వినోద్ మరాఠి, బక్కర్‌అలీ, ఇఫతేఖర్, నర్సింహా చారి, ఆకాష్, సాయ్యద్ సాడ్, బాను ప్రకాష్, ఆరిఫ్, ఎండీ ఇర్ఫాన్, లక్ష్మణ్, భారత్ పటేల్, సతీష్ నాకోటి తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు అందుబాటులో లేని వ్యవసాయ అధికారులు

### మూతపడుతున్న రైతు వేదికలు - ఇష్టం వచ్చినట్లు డ్యూటీలు

### కొందరు ఏఈవోలు వారానికి రెండు రోజులు హాజరు

### శనివారం డ్యూటీకి పంగనామం - అయోమయ స్థితిలో రైతులు




మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలో వ్యవసాయ అధికారులు రైతులకు అందు బాటులో ఉండడం లేదన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. గ్రామాలలో రైతు వేదికల వద్దకు రైతులు ఏ సమయంలో వెళ్ళిన అక్కడ మూతపడి ఉండడం కొందరు వ్యవసాయ విస్తరణ అధికారులు అందుబాటులో ఉండకపోవడంతో రైతులు వెను తిరిగే పరిస్థితి నెలకొంది. మండలంలో ఏడు క్లస్టర్లు ఉండగా ఒక్కో క్లస్టర్ కు రెండు లేదా మూడు గ్రామాలు వాటి పరిధిలో ఉన్నాయి. కొందరు వ్యవసాయ విస్తరణ అధికారులు అసలు రైతు వేదికలే తీయకుండా తమకు సంబంధించిన క్లస్టర్ పరిధిలో ఉన్న గ్రామాల్లో ఫీల్డ్ వర్క్‌లో లేకుండా డ్యూటీ చేస్తున్నట్టు చలాయిస్తున్నారని రైతులు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు వారానికి రెండు రోజులు మాత్రమే ఉద్యోగం చేస్తూ మమ అనిపించి వెళ్తున్న పరిస్థితి నెలకొంది. సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేసే విధానం గురించి రైతులకు ఎంతమంది వివరించారన్న ప్రశ్నలు లేకపోలేదు. అమాయకమైన రైతులే టార్గెట్‌గా నకిలీ కల్తీ విత్తనాలు అమ్మే వారు మండలంలో చాపకింద నీరులా మారుతున్నారు. వీటన్నిటిని అరికట్టాలంటే వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి సరైన సమయంలో వారికి సూచనలు చేయా ల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడు తున్నారు. ఏదేమైనా మండలంలో వ్యవసాయ అధికా రులు రైతులకు అందుబాటులో ఉండాలని వారు కోరుతున్నారు.

### చిట్యాల ఐలమ్మ మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో పోరాడి సాధించుకున్న

## హక్కులను కాపాడుకుందాం

### ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి




భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణ కేంద్రంలోని ఉద్యోగుల భవనంలో ఐద్వా జిల్లా 3వ మహాసభలు నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు జిల్లా అధ్యక్షురాలు కవ్వారు రామేశ్వరి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి గారు హాజరై మాసవిల ప్రారంభంగా సూచికంగా జండా ఆవిష్కరణ చేయడం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల పై అనేక దాడులు జరుగుతున్నాయి అదేవిధంగా హింసకు గురవుతున్నారు. అధికారంలోకి వస్తే ఏటా రెండు కోట్ల ఉద్యోగాన్ని ఇస్తామని హామీ ఇచ్చారు కానీ అవి ఏమీ నెరవేరలేదు అన్ని సంస్థలను ప్రైవేటీకరణ చేయడం అనేది జరిగింది. బిజెపి ప్రభుత్వం మహిళల హక్కులను హరించేస్తున్నది అదేవిధంగా మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేస్తుంది, మనుధర్మ శాస్త్రంలో మహిళలను ఇంటికే పరిమితం చేయాలని , అంతివేతకు గురిచేయాలని, మహిళల దుస్తుల కారణంగా అత్యాచారానికి గురవుతున్నారని మోడీ ప్రభుత్వం చెప్తుంది, భక్తిమయంలో ఉంచి వారిని రాజకీయంగా ఎదగకుండా వల్ల కుర్చీలను కాపాడుకుంటున్నారు, మహిళలు వార్తలు విని రాజకీయ పరిస్థితులను గురించి అవగాహన పెంచుకోవాలని మాట్లాడారు. కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చనందు కాంగ్రెస్ అధికారంలోకి రావడం జరిగింది ప్రజాపాలన పేరుతో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ ఇచ్చింది. ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నది అదేవిధంగా మహిళలకు ఇస్తానన్న 2500 రూపాయలు ఇవ్వకుండా కాలయాపన చేసి ఉచితంగా గ్యాస్‌కి సబ్సిడీ ఇస్తున్నానని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదని అన్నారు నిత్యవసర ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి అని అన్నారు. మల్లు స్వరాజ్యం చాకలి ఐలమ్మ స్ఫూర్తిని తీసుకొని మహిళలు పోరాటాలకు కదలి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, జిల్లా ఉపాధ్యక్షురాలు దోనూరు నిర్మల, సహాయ కార్యదర్శి మల్లెపల్లి లలిత, కోశాధికారి కల్లూరి నాగమణి, బత్తుల జయమ్మ కేసు రెడ్డి జయమ్మ, రేష్మ, మాయరాణి, ఆవుల కలమ్మ, గోపమ్మ, వసంత పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే కుంభం రాక

భువనగిరి, మేజర్‌న్యూస్ : బుధవారం ఉదయం 10:30కు రావిభద్రారెడ్డి గార్డెన్స్‌లో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరికి వస్తున్న సందర్భంగా భువనగిరి సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు రాగలరని భువనగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ తెలిపారు.

## పేదవారి హాస్పిటల్ ఖర్చులకు సీఎం రిలీఫ్ ఫండ్

### ఎమ్మెల్యే మందుల సామెల్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : పేదవారి హాస్పిటల్ ఖర్చులకు సీఎం రిలీఫ్ ఫండ్ ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మంగళవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తుంగతుర్తి నూతనకల్ మద్దిరాల జాజిరెడ్డిగూడెం మండలాలకు సంబంధించిన 30 లక్షలు విలువ చేసే 80 సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడినారు. యాక్సిడెంట్ వల్ల గాని అనారోగ్యం వల్ల గాని ప్రభుత్వ ఆసుపత్రిలో కాకుండా ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం అయ్యే ఖర్చులో కొంత భాగాన్ని పేదవారికి, మధ్యతరగతి వారికి ముఖ్యమంత్రి అత్యవసర నిధి నుండి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమములో మండల పార్టీ అధ్యక్షులు దొంగర గోవర్ధన్, గ్రామ శాఖ అధ్యక్షులు కుంచాల ప్రవీణ్ రెడ్డి, గానుగబండ మాజీ సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి మరమ్మత్తు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వలిగొండ నాగారం మధ్య ఉన్న మూసి బ్రిడ్జి వంతెన మరమ్మత్తు పనులను మంగళవారం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరితగతిన మరమ్మత్తు పనులు పూర్తిచేయాలని, పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి,కంకల కిష్టయ్య, బత్తిని లింగయ్య గౌడ్, మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్, గరిసె రవి, పల్సం సతీష్ గౌడ్, బద్ధం సంజీవరెడ్డి, గంగాపురం సతీష్, బత్తిని సహదేవ్ గౌడ్, కాసుల వెంకన్న, గంగాపురం దైవాదినం గౌడ్, కొండూరు సాయి, ఆదిమూలం సోమేశ్, రాపోలు శ్రీనివాస్ పాల్గొన్నారు.

సూర్య




### గౌరాయిపల్లి చెరువులో

## చేపపిల్లలను విడుదల చేసిన ఎమ్మెల్యే



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట మండలం గౌరాయిపల్లి గ్రామంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హన్మంత్ కె.జెండగే గౌరాయిపల్లి చెరువులో చేప పిల్లలను విడుదల చేసారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ సొంత నిధులతో చెక్ డ్యామ్ నిర్మించి కాలువ మరమ్మతులు చేయించి గౌరాయిపల్లితో పాటు పలు గ్రామాల చెరువును సస్యశ్యామలం చేసిన తర్వాత ముదిరాజ్ సోదరుల కోసం చెరువులో చేప పిల్లలు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ, ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామికి పాలాభిషేకం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మంగ వారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసాగా యి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధ నలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం పురోహి తులు భార్గవాచార్యులు, అర్చకులు మురళీకృష్ణ మాచార్యులు మాన్య సూక్త పటణాలతో అభిషే కం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూలమాలలతో, వెయ్యి తమలపాకులతో స్వా మిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆల యంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మండపంలో ఉత్సవమూ ర్తులకు అభిషేకించి అర్పించారు. పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగే శ్వరుడిని కొలిచి చరమూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు.

## ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకం మాకొద్దు

### - గతంలో శివగంగ ఎత్తిపోతల పథకంతో నష్టపోయి ఉన్నాం

### - చింతలపాలెం ఎమ్మార్వోకి విన్నపం




చింతలపాలెం, మేజర్‌న్యూస్ : టెండర్ నెంబర్ టీ.డి.ఆర్ 3103599 11-03-2022 ద్వారా గత ప్రభుత్వం వారు గ్రామాల రైతులను సంప్రదించకుండా చింతలపాలెం మండలంలోని వెల్లటూరు శివారు నుండి హుజుర్‌నగర్ వరకు నిర్మించబోయే ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకానికి సర్వే నిర్వహించారని అప్పటినుండి రెవెన్యూ అధికారులకు మాకు ఈ ఎత్తిపోతల పథకం వద్దని దరఖాస్తు ఇస్తూ ఆ ప్రభుత్వంపై నిరసనలు రాస్తారోకో చేసి అడ్డుకున్నామని కానీ ప్రభుత్వం మారిన మా తలరాత మాత్రం మారట్లేదని ఒకసారి శివగంగా ఎత్తిపోతల పథకం ద్వారా నష్టపోయి ఉన్నామని ఆ నష్టం ఇప్పటికీ కొనసాగుతుందని మళ్లీ అదే భూముల్లో ఇంకో లైన్ వేయటం బాధాకరమని ఇప్ప టికే పంటలు సరిగా లేక విలవిల పోతున్న మమ్మల్ని ఇంకా నష్టపోయేలా చేస్తున్నారని ఈ ఎత్తిపోత పథకానికి మేము పూర్తిగా వ్యతిరేకమని దీనికి ఎట్టి పరిస్థితుల్లో సహకరించే లేదని చింతలపాలెం, వెల్లటూరు, మేళ్లచెరువు, సింగారం గ్రామాల రైతులందరూ కలిసి మంగళవారం ఎమ్మార్వోకి దరఖాస్తు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భూమి నష్టపోయే రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నాడు సమస్యల వలయంలో చర్లగూడ రోడ్డు

### నేడు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రావు చొరవతో పరిష్కారం



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలోని రాజపేటతండా డబుల్ రోడ్డు నుంచి చర్లగూడ, వెంకేపల్లి, ఖుదాబక్షపల్లి మూడు గ్రామాలను కలుపుతూ సింగిల్ రోడ్డు దట్టమైన చెట్లతో రోడ్డుకు రెండు వైపులా ఒక అడవిని తలపించేది. ఈ రోడ్డు మార్గంలో ప్రమాదాలు తరచూ జరుగుతుండడంతో రైతులు ప్రజలు బాటసారిలు భయభ్రాంతులకు గురయ్యేవారు. ఈ విషయం కాస్త నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు దృష్టికి ప్రజలు తీసుకపోవడంతో స్పందించిన ఆయన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి విషయం కాస్త తెలియజేశారు. స్పందించిన ఎమ్మెల్యే రోడ్డు మార్గానికి ఇరువైపుల చెట్లను తొలగించాలని రవీందర్ రావుకు సూచించారు. మంగళవారం జెసిబితో రోడ్డుకిరువైపులా చెట్లను తొలగించడం చకచకా జరిగిపోతున్నాయి. అక్కడున్న ప్రజలు రవీందర్ రావుకు, స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డే వెంకటేష్, జంగయ్య, కృష్ణయ్య, వెంకటయ్య వడ్డే రమేష్, సిరుపంగి శ్రీనివాస్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయుటకు స్థల పరిశీలన



అడవిదేవులపల్లి, మేజర్‌న్యూస్ : కలెక్టరు ఆదేశాల ప్రకారం ఆర్.దస్రు నాయక్ ఎంఎస్ఓ వానాకాలం 2024 ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశం మంగళవారం ఎంపిడివో కార్యాలయం అడవిదేవులపల్లిలో మండల స్థాయి సమావేశం ఎంపిడివో (ఇంచార్జి) ఎం.డి.మొహాసిన్ బిన్ అహ్మద్ కలిసీ నిర్వహించడం జరిగింది. వరి సన్నరకం మరియు దొడ్డు రకాలకు వేరువేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయుటకు స్థల పరిశీలన జరిపి ముందస్తు తీసుకోవాల్సిన చర్యలకై తగు సూచనలు ఇవ్వడం జరిగింది. తదుపరి మండల కేంద్రంలోని పిహెచ్‌సి సెంటర్ సందర్శించి ఓపి రిజిస్టర్ పరిశీలించి వైద్య నిమిత్తం వచ్చిన వారితో వైద్యం అందించే విధానం అడిగి తెలిసుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో ఏపిఎం ఎం.శేషయ్య, సీసీ, విఓఏలు హాజరైనారు.

## జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

### - అన్ని రకాల ధాన్యానికి బోనస్ చెల్లించాలి

### - రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్



భువనగిరి, మేజర్‌న్యూస్ : జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి అన్ని రకాల ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లించాలని రైతు సంఘం సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే వరి కోతలు ప్రారంభమయ్యాయని 25 శాతం వరకు పూర్తయ్యాయని అన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడం వల్ల తక్కువ రేటుకే ప్రైవేటు వ్యాపారులకు అనుకుంటున్నారని అన్నారు. యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ప్రతి గింజలు కొనుగోలు చేయాలని అన్నారు. ఎన్నికల ముందు చెప్పిన విధంగా కనీస మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు 500 రూపాయలు బోనస్ చెల్లించాలని అన్నారు. ప్రభుత్వం బోనస్ ను ఎగ్గొట్టడం కోసం సన్న రకం ధాన్యానికి మాత్రమే బోనస్ చెల్లిస్తామని చెప్పడంతో పాటు వడ్ల సైజును కొలిచి ప్రభుత్వం యొక్క నామ్స్ ప్రకారం ఉంటేనే బోనస్ చెల్లిస్తామని చెప్పడం అన్యాయం అన్నారు. జిల్లాలో 80 నుండి 90 శాతం వరకు రైతులు దొడ్డు ధాన్యాన్ని పండిస్తారని మిగిలిన ఆ పది, ఇరవై శాతం సన్న రకానికి కూడా బోనస్ ఎగ్గొట్టడం కోసమే ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. అదేవిధంగా ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రూపాయల రుణమాఫీని వెంటనే చేయాలన్నారు. ఒక పంట సీజన్ అయిపోయినప్పటికీ రైతు భరోసా కింద నేటికి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయలేదన్నారు. ప్రభుత్వం చెప్పింది చెప్పినట్టుగా చేయకుండా రైతులను మోసం చేస్తుందన్నారు. జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఏ మండలానికి ఆ మండలంలో ఉన్న పార్ బాయిల్డ్ రైస్ మిల్లులకు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు, రైతు సంఘం నాయకులు యాదిరెడ్డి, మన్నే పద్మా రెడ్డి, బోయపల్లి పురుషోత్తం రెడ్డి, గొంగిడి వెంకట్ రెడ్డి, కందాల సుధాకర్ రెడ్డి, కూసుకుంట్ల అయన్ రెడ్డి, మేకల నరసింహ తదితరులు పాల్గొన్నారు.